నెమిలకాల్వలో స్వామి గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

వంగాల స్వామిగౌడ్‌కు మంత్రి నివాళి

వలిగొండ, నవంబర్ 4 : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాజకీయ నాయకుడు వంగాల స్వామి గౌడ్ దశదిన కర్మను శనివారం మండలంలోని నెమిలకాల్వలో నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరై స్వామిగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రితోపాటు జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, రాష్ట్ర గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, మాజీ హైకోర్టు జడ్జి వంగాల ఈశ్వరయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, వలిగొండ ఏఎంసీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, వంగాల వెంకన్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, గూడూరు శివ శాంత్‌రెడ్డి, గూడూరు శ్రీధర్‌రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి నివాళులర్పించారు.

పోలింగ్ విధులపై అవగాహన కలిగి ఉండాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 4 : పోలింగ్ విధులపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసీ ఓటింగ్, పోలింగ్ నియమాల గురించి వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానం గురించి తెలియజేయాలన్నారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాల్లో అమర్చడం, హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని సూచించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లోని సూచనల ప్రకారం పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ హరినాథరెడ్డి, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

దాసరి పాండుకి సేవాభారతి జాతీయ పురస్కారం

అవార్డు అందుకుంటున్న దాసరి పాండు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 4 : పట్టణ పరిధిలోని రాయగిరి గ్రామానికి చెందిన దాసరి పాండుకి సేవా భారతి జాతీయ పురస్కారం లభించింది. శనివారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కుటుంబ సభ్యులతో కలిసి అవార్డును అందుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బండలపై అద్భుతమైన శిల్పాలు చెక్కడం, బియ్యం గింజలపై పేర్లు రాయడం వంటి సూక్ష్మ కళలను గుర్తించి అవార్డును అందజేసినట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పైళ్ల గెలుపు కోసం హోమం

పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 4 : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మూడోసారి అఖండ మెజార్టీతో గెలుపొందాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు అతికం లక్ష్మీనారాయణగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని నమాత్‌పల్లిలో గల పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు కంచి మల్లయ్య, సర్పంచులు కడమంచి ప్రభాకర్, మద్ది బుచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ పబ్బతి రాములు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బబ్బురి రమేశ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేసి కష్టాల పాలు అవ్వొద్దు

- సీఎం కేసీఆర్ పాలనలోనే మరింత అభివృద్ధి
- ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్‌దే విజయం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

కొండమడుగు ఇంటింటి ప్రచారంలో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్, నవంబర్ 4 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేయొద్దని, కష్టాలపాలు కావొద్దని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగులో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నాశనం చేయడానికి కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారన్నారు. మోసపూరిత హామీలను ఇస్తూ, ఎవరెన్ని మాటలు చెప్పినా ప్రజలు నమ్మొద్దని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. అనంతరం గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాకిటి గణేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, కిరణ్, మున్నా పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

భువనగిరి అర్బన్ : ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల కూతురు మన్విత్తారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని తాజ్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేశ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, మండల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు, నాయకులు మురళి, ధనుంజనేయులుగౌడ్, ప్రవీణ్‌కుమార్‌గౌడ్, బొమ్మరపు బాలరాజ్, వరిగంటి రమేశ్, గుల్లని రాజు, ఎస్‌కే.యాకూబ్, రాంపల్లి మల్లేశ్, ర్యాకల నరసింహ, ఎస్‌కే హైమద్, వరిగంటి సుధీర్, వరిగంటి కృష్ణ, దేవునూరి భాస్కర్, వరిగంటి హరికృష్ణ, బింగి పాండు, గుండె లక్ష్మీనారాయణ, బాంద్ర రమేశ్, వర్గంటి ఆదర్శ్, వరిగంటి సన్నీ, మహేశ్, గణేశ్, శివ, బీరప్ప, గంజి సందీప్‌కుమార్, సోమన నాగేశ్, పండుగ సారికకిరణ్, రాంపల్లి మమత, అరుణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : సిరివేనుకుంట ప్రచారంలో ఎమ్మెల్యే పైళ్ల సతీమణి వనితకు బొట్టు పెడుతున్న మహిళలు

భువనగిరి అర్బన్ : పట్టణంలో 2, 5వ వార్డుల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కూతురు మన్విత్తారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన పైళ్ల శేఖర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, నాయకులు సూరజ్, నితీశ్, నాగు, అజమ్, శివ, రాహుల్, శ్రవణ్, బాలరాజు, సుధాకర్, గోపాల్, రాజు, సత్యం పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : తాజ్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వలిగొండ : మండలంలోని కేర్చిపల్లి, నాతాళ్లగూడెం, వెంకటాపురంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, ఎంపీటీసీలు సామ రాంరెడ్డి, మోటె నర్సింహ, సర్పంచులు కొత్త నర్సింహ, మద్దెల మంజుల, అంజిరెడ్డి, నాయకులు సత్తిరెడ్డి, నర్సింహ, బాలేశ్వర్ పాల్గొన్నారు.

వలిగొండ : కేర్చిపల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

PUBLIC NOTICE

The General public/s are hereby informed that my client "SRI SAMPUTA NARASIMHA SWAMY SRI SUBRAHMANYA MUTT", purchase open land in Survey No. 116/AA-E/2/1/1/2, and 116/E/1/1/1/2, admeasuring 1052.7 Square Yards, or 880.19 Square meters, Situated at Block No.1, Gundlapally (V), Yadagirigutta (M), Yadadri Bhongir (D), Telangana, bounded by : North : 20' Wide Road; South : Vendor's Land; East : Plot No. 61; and West : Plot No. 63 vide Agreement of Sale from GUNDALAPALLI SRIRAAM, S/o Gundlapalli Dhasaradha, aged about 53 years, R/o. H.No. 3-10, Sriram Nagar, Yadagirigutta (T) & (M), Yadadri Bhongir (D)-508115, Telangana, being absolute owner vide doc., No. 19072/2022. If any person/s or parties are having any objection/claim/interest/dispute in respect of the above said property, the same may be informed within (7) days from the date of this public notice to the address mentioned below, failing which my client will proceed to registered the sale. If any claim thereafter shall stand null & void, at their own risk.

Sd/- M. Manoj Kumar, Advocate,
3-5-1097, 1st Floor, lane beside HP Petrol Bunk,
Opp: Blood Bank, (IPM), Narayanguda,
Hyderabad -029.
(M): +91-8074373324,+91-9440833888